భారీ వర్షంతో రోడ్లు జలమయం


పోలీస్ స్టేషన్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సర్వీసు రోడ్డుపై భారీగా నిలిచిపోయిన నీరు


వర్షానికి తడిచిన వేరుశనగ మండీలు

మద్దిపాడు: మండలంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు 10 సెంటీమీటర్ల పైగా వర్షం కురిసింది. వర్షం భారీగా కురవడంతో మద్దిపాడు వద్ద హైవేకి ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లు జలమయమయ్యాయి. భారీగా వర్షం కురవడంతో సామాన్య ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు అడుగు పెట్టలేదు. పాఠశాలలు మధ్యాహ్నం నుంచి విద్యార్థులను ఇళ్లకు పంపించి వేశారు. పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలిగింది. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నారు.


మద్దిపాడు సెంటర్లో హోరున కురుస్తున్న వర్షం

కొత్తపట్నంలో భారీ వర్షం

కొత్తపట్నం: మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. శుక్రవారం మోస్తరు జల్లులు కురిసినా..శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం కురుస్తూనే ఉంది. వాయుగుండం నేపథ్యంలో మత్స్యకారులు బోట్లు, వలలు, ఇంజన్లను ముందుగానే సురక్షిత ప్రాంతాలకుతరలించారు. శనివారం ఒక్క రోజే 38.8 మి.మీ వర్షపాతం నమోదైంది. అయితే వర్షానికి వేరుశనగ సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటనుకోసి ఎండబెట్టి మిషన్‌కు వేసే లోపే వర్షం కురవడంతో తడిసిపోయాయి. దీంతో కాయలు నల్లగా మారి పప్పు మొలకలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. తడిచిన కాయలు ఎవ్వరూ కొనుగోలు చేయరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి రూ.20 నుంచి రూ.30 వేల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందంటున్నారు.

నేటి నుంచి పాఠశాలల్లో స్వచ్ఛత పక్వాడా

చీమకుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో నేటి నుంచి 15వ తేదీ వరకు స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంతనూతలపాడు జిల్లా పరిషత్ హైస్కూలు హెచ్‌ఎం ఉమామహేశ్వరి తెలిపారు. దానిలో భాగంగా శనివారం పాఠశాలలోని విద్యార్థులతో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, టీచర్‌లు ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమాన్ని రానున్న 15 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించాలని హెచ్‌ఎం తెలిపారు.


విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న టీచర్‌లు

కార్మికులకు మస్టర్ పాయింట్లు ఏర్పాటు చేయాలి

ఒంగోలు టౌన్: నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు అన్నీ రకాల మౌలిక సౌకర్యాలతో మస్టర్ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి శ్రీరాం శ్రీనావాసరావు కోరారు. ఈ మేరకు కమిషనర్‌ను ఏఐటీయూసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులందరికీ ఇళ్లు నిర్మించి మున్సిపల్ వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నెల వేతనంలో ఈఎస్‌ఐ కట్ చేస్తున్నా వారికి ఉపయోగం లేకుండా పోతుందని, తక్షణమే హెల్త్ కార్డులు అందచేయాలని, ఈపీఎఫ్ రికార్డులను సరిచేయాలని, రెగ్యులర్ కార్మికులకు ఇచ్చినట్లే ఆప్కాస్ కార్మికులందరికీ యూనిఫాం, కొబ్బరినూనె, చెప్పులు ఇవ్వాలని, కార్మికుల యూనిఫాం కుట్టుకూలి రూ.300 మాత్రమే ఇస్తున్నారని, వాటిని రూ.700 పెంచాలని కోరారు. కోవిడ్ సమయంలో తీసుకున్న కార్మికులను ఒక్కరిని కూడా తీసివేయకుండా చర్యలు తీసుకోవాలని, కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి వారు చేసిన సేవలను గుర్తించాలన్నారు. సీనియర్ నాయకులు సయ్యద్ సర్దార్, పీవీఆర్ చౌదరి, ఉప్పుటూరి ప్రకాశరావు, కందుల ఆదినారాయణ, కుర్నేపాటి బాలకృష్ణ, పాలేటి ఆంజనేయులు, కుమ్మరి సాల్మన్,ఆనంద్ తదితరులు కమీషనర్‌ను కలిసిన వారిలో వున్నారు.


నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌ను కలిసిన ఏఐటీయూసీ నేతలు

క్లుప్తంగా

కనకారావు సేవలు మరువలేనివి


కనకరావును సన్మానిస్తున్న ఉద్యోగులు

ఒంగోలు టౌన్: విధి నిర్వహణలో కచ్చితమైన సమయపాలన, వృత్తి పట్ల నిబద్ధత కలిగిన కనకరావు సేవలను ఎన్నటికీ మరచిపోలేమని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ విశ్రాంత కమిషనర్ డాక్టర్ పి.దుర్గాప్రసాదరావు అన్నారు. ఏపీవీవీపీలో సుదీర్ఘకాలం ఆఫీసు సబార్డినేట్‌గా విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ చేసిన కనకరావుకు స్థానిక ఐఎంఏ హాలులో ఆత్మీయ వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా పలవురు వక్తలు కనకరావు వ్యక్తిత్వాన్ని, వృత్తి పట్ల నిబద్ధతను కొనియాడారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు. డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సభకు డాక్టర్ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా విశ్రాంత సమన్వయకర్త డాక్టర్ ఎస్ఎస్ మూర్తి, ఎన్జీఓ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు శరత్‌బాబు, కోయ కోటేశ్వరరావు, వైద్యులు సూరిబాబు, శ్రీనివాసరావు, సుమయా ఖాన్, ఇంద్రాణి, సునీత పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యానికి క్రీడలు అవసరం

దర్శి: మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్వీ రమణ సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది కలిసి ఇండోర్ క్రీడలు, చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్ రేస్ వంటి క్రీడలు నిర్వహించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జి డాక్టర్ జి.వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్వీ రమణ మాట్లాడుతూ జాతీయ క్రీడా హీరో ధ్యాన్ చంద్ అందించిన కృషిని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కనిగిరి రూరల్: వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రియార్షనంద అన్నారు. పట్టణంలోని దేవాంగ నగర్‌లో శనివారం వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియార్షనంద మాట్లాడుతూ వాతావరణం మార్పులతో డెంగీ, మలేరియా, అతిసారా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వర్షకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే ఆస్పత్రులకు రావాలన్నారు. సూపర్‌వైజర్ ఉమామహేశ్వరరావు, మలేరియా అధికారి రామాంజనేయులు, సచివాలయం హెల్త్ సెక్రటరీ లక్ష్మీ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పామూరు: తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి రాధ అన్నారు. మండలంలోని వగ్గంపల్లెలో వరినారుమళ్లు, జనుము పంటలను శనివారం ఏఓ రాధ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు కురిసిన వర్షంతో పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని, బెట్టదశలో ఉన్న పైర్లకు వర్షం వల్ల మేలు చేకూరిందన్నారు. రానున్న రెండు రోజుల్లో వర్షాలు అధికమైతే రైతులు పంటలకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పొంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఆమె వెంట వీఏఏ అభిషేక్, రైతులు ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ఒంగోలు సబర్బన్: నగరంలోని పారిశుధ్య పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కమిషనర్ శనివారం తెల్లవారు జామున నగరంలోని ఒకటో శానిటేషన్ డివిజన్‌లోని మస్టర్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. హాజరుకాని కార్మికుల నుంచి వివరణ తీసుకోవాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. కార్మికులతో కమిషనర్ ముఖాముఖి నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి 10.30 గంటల వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కార్మికుల సమస్యల గురించి వాటి పరిష్కారానికి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పారిశుధ్య కార్మికుల కోసం మెడికల్ క్యాంపులు నిర్వహించి కార్మికుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.


కాలువల పక్కన ఆక్రమణలు పరిశీలిస్తున్న కమిషనర్, అధికారులు

ఆక్రమణలు తొలగించాలి...

నగరంలోని మురుగు కాలువల వెంట ఆక్రమణలను తొలగించాలని కమిషనర్ వెంకటేశ్వరరావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఇంజినీరింగ్, పారిశుధ్య అధికారులతో కలిసి పర్యటించారు. మామిడిపాలెం ఎస్ఎస్ ట్యాంకు, రెడ్డి హాస్టల్ వెనక వైపు ఉన్న కాలువను ఆక్రమించి పైపులను వేసి ప్రధాన కాలువ నుంచి మురుగు నీరు పోకుండా అడ్డంగా గోడ నిర్మాణం చేయటాన్ని కూడా పరిశీలించారు. స్థలాలను సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల దృష్ట్యా వర్షం నీరు నిలిచే ప్రాంతాల్లో పర్యటించి తగు సూచనలు చేశారు.

కేజీబీవీలో పడకేసిన పారిశుధ్యం


కేజీబీవీ ప్రహరీ వద్ద చెత్తాచెదారం

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రహరీ వెనుక మురుగు నిలిచిపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గోడ వెంట పెద్ద గుంత ఉంది. విద్యాలయం నుంచి వృథా నీటితో పాటు భోజనానికి ఉపయోగించిన తర్వాత ఉన్న వ్యర్థ పదార్థాలను అక్కడే వేయడంతో నిల్వ ఉన్న మురుగుపై ఈగలు, దోమలు వాలి స్వైర్య విహారం చేస్తున్నాయి. పక్కనే బాలికలు భోజనాలు చేసే హాలు ఉంది. భోజనం తినే సమయంలో భరించలేని దుర్వాసన వెదజల్లుతోందని బాలికలు వాపోతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. బాలికలకు జ్వరాలు రావడంతో అక్కడే ఉన్న ఏఎన్ఎం చికిత్స చేస్తున్నారు. అప్పటికీ జ్వరం తగ్గక పోవడంతో ఉపాధ్యాయుల అనుమతితో వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నామని తల్లిదండ్రులు తెలిపారు. విద్యాలయం పక్కనే పొలాలకు వెళ్లే రహదారి కావడంతో రైతులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అటు వైపు వెళ్లే వారు దుర్వాసన వెదజల్లడంతో ముక్కు మూసుకొని వెళ్తున్నారు. మురుగు నిలిచిపోవడంతో ఈగలు, దోమలు ప్రబలి జ్వరాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో పారిశుధ్యం క్షీణిస్తే మరిన్ని సమస్యలు తలెత్తే ముంపు ఉందని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు, ఆరోగ్య సిబ్బందికి చెప్పినా పట్టించుకున్న దాఖలు లేవని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఏ రోజు మురుగుపై బ్లీచింగ్ చల్లిన పాపానా పోలేదని స్థానికులు చెప్పారు. సమావేశాల్లో మాత్రం మండల అధికారులు, కూటమి నాయకులు పాఠశాలల్లో పర్యటించామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యాలయం ప్రాంగణంలో కాలువలు నిర్మించి మురుగు నీరు చివరి వరకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నగరంలో పింఛన్ల పంపిణీ


లోతట్టు ప్రాంతాల్లో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు సబర్బన్: నగరంలోని 21వ డివిజన్ ధారావారితోటలో ఎమ్మెల్యే జనార్దన్ పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నగరంలో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నివాసముంటున్న వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావును ఆదేశించారు. మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

30 వరకు పోలీసు యాక్ట్ అమలు

ఒంగోలు టౌన్: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, యూనియన్లు పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలను నిర్వహించరాదన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

దర్శి: విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని దర్శి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సయ్యద్ అబ్దుల్ కరీం సూచించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు, గాలులతో రైతులకు సంబంధించిన కరెంట్ మోటార్లు, స్టార్టర్ డబ్బాలు, సర్వీస్ వైర్‌లు తడిసి ఉంటాయని, వాటిని ముట్టకోవడం, వాటి వద్దకు వెళ్లడం చేయవద్దని చెప్పారు. అలాగే ఇంటికి సంబంధించిన సర్వీస్ వైర్లు, వేలాడే తీగలు, కరెంటు స్తంభాలు, ఇనుప స్తంభాలు, లైన్ మీద ఆనుకుని ఉన్న చెట్లుకొమ్మలు ముట్టుకునే ప్రయత్నాలు చేయవద్దన్నారు. రోడ్లపై, కాలువ గట్ల వద్ద, డొంకల్లో పోల్స్ వైర్లు తెగపడి ఉండే అవకాశాలు ఉన్నాయని అలాంటి ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే లైన్‌మెన్, ఏఈ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912కు కాల్ చేయాలని సూచించారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
BAJAJ MAXIMA DIESEL BS VI
2022 MODEL AP39 VA 4686
Cell : 99594 43604
37-1-14, 2nd Floor, Vara Prasad Complex, Beside East KB Restaurant, Trunk Road, ONGOLE.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా, ఒంగోలు పట్టణం, భాగ్యనగర్ 3వ లైన్, డోరు నెం.37 - 1-406(6)రులో నివాసం, లేట్ కాటివర్తి సుబ్బారెడ్డి గారి భార్య శ్రీమతి ఉదయమ్మ అలియాస్ ఉదయలక్ష్మీ, అనువారు మాకు యిచ్చిన సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది-

లోగా క్రింది షెడ్యూలు దాఖలాస్తిని తే.17.12.1965దిన శ్రీ కురుగంటి వెంకటరమణయ్య గారి కుమారుడు వెంకట్రామయ్య గారి వద్ద శ్రీ పెద్దిరెడ్డి రాఘవరెడ్డి గారి కుమారుడు చిన కోటిరెడ్డి గారు కొనుగోలు చేసి ఒంగోలు స.రి. వారి ఆఫీసులో దస్తావేజు నెం.5260/1965రుగా రిజిష్టరు కాబడి, దరిమిలా ఆయన యావదాస్తులను గురించి తే.05.02.1970దిన వీలునామా వ్రాయించి ఒంగోలు స.రి. వారి ఆఫీసులో దస్తావేజు నెం. 50/1970రుగా రిజిష్టరు చేసి సదరు వీలునామాను ఎట్టి మార్పులు చేయకుండా తే.23.07.1970దిన మరణించియున్నారు. సదరు వీలునామాలోని అంశముల ప్రకారం క్రింది షెడ్యూలు దాఖలాస్తి మా క్లయింటుకు సర్వసంపూర్ణ హక్కులతో చెంది మా క్లయింటు స్వాధీనానుభవములో కలిగి నిర్వివాదముగ అనుభవించుచున్న ఆస్తియైయున్నది. క్రింది షెడ్యూలు దాఖలాస్తికి సంబంధించి శ్రీ పెద్దిరెడ్డి రాఘవరెడ్డి గారి కుమారుడు చిన కోటిరెడ్డి పేరున గల విక్రయ దస్తావేజు నెం.5260/1965రు మరియు సదరు చినకోటిరెడ్డి గారు వ్రాసిన వీలునామా దస్తావేజు నెం. 50/1970రు మా క్లయింటు వద్దపోయినవి. ఇప్పుడు సదరాస్తిని మా క్లయింటు యితరులకు విక్రయించుటకు సిద్ధంగా ఉండియున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలాస్తిపై ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు, అక్షేపణలు గాని, హక్కులుగాని, ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన పది (10) రోజులు లోపల వ్రాతపూర్వకమైన ఆధారములతో క్రింది అడ్రసుకు తెలియపరచవలెను. లేనియెడల సదరాస్తి నిర్వివాదమైన ఆస్తియని మా క్లయింటు యితరులకు విక్రయించి వారి పేరున రిజిష్టరు పత్రములు వ్రాయగలవారు. తదుపరి సదరాస్తిపై ఎటువంటి అక్షేపణలు వచ్చిన యెడల అట్టివి చెల్లనేరవు మరియు మా క్లయింటు మరియు వారి యొక్క కొనుగోలుదార్లును బద్ధపరచజాలవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: ప్రకాశంజిల్లా - ఒంగోలు స.రి. యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్లో చేరిన ఒంగోలు పట్టణం - ధారావారితోట - వార్డు నెం.3, 13వ బ్లాకు, టి.యస్ నెం.640రు, రెవిన్యూ వార్డు నెం. 26, ప్లాటు నెం. 28రు దాఖలా య.0.09 1/2 సెంట్లు లేక 459.8 చ.గలు స్థలములో యిందులో గల ఆర్‌సిసి గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోరు గల డోరు నెం. 37-1-403/ 12 ఆస్తికి ప్రస్తుత హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం.29రులో గల పెట్రోల్ బంకు. **దక్షిణం :** రాజమాత టవర్స్ అపార్ట్‌మెంట్. **పడమర :** వేమూరి వినోద్ కుమార్ ఆస్తి. **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు.

స్థలం : ఒంగోలు
తేది: 31.08.2024.

బొడ్డు రామలింగం, AP/1697-A/1992, బోడపాటి శ్రీనివాసరావు
అడ్వకేట్స్ డోరు నెం.8-513/81 బృందావన్ నగర్,
శ్రీ సాయి ఎన్‌క్లేవ్ ఒంగోలు. ఫోన్ : 98665 88599

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
అంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1)) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002) (స్థిరాస్తుల కొరకు)

[illegible] సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) [illegible] 13(12) [illegible] 60 [illegible]

[illegible] సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని [illegible]

[illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు వారి చార్జీకి లోబడి ఉంటాయి.

1) ఎస్‌ఎల్‌ఆర్‌ఎమ్ జూనియర్ కాలేజ్ బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ రత్నదీప్ — అధీకృత అధికారి పేరు : శ్రీ బిభు ప్రసాద్ సాహో — ఫోన్ నెం.73762 85560

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ [illegible] మెడికల్ & ఫ్యాన్సీ, ప్రొప్రైటర్ : శ్రీమతి పాతపాటి సులోచన, [illegible] ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. 2) శ్రీమతి పాతపాటి సులోచన, [illegible] డి.నెం.42-1-178 [illegible] ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. 3) శ్రీ [illegible] ఆనంద రావు, [illegible] డి.నెం.6-228, [illegible] నగర్, 3వ లేన్, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002.
డిమాండ్ నోటీసు తేది : 06.06.2024 — స్వాధీనత తేది : 27.08.2024
బకాయి మొత్తం : రూ.18,88,174.98 పై [illegible] నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : [illegible] సర్వే నెం.86/2, ప్లాట్ నెం.62, మొత్తం స్థలం విస్తీర్ణం 240 చ.గజాలు లేదా 200.66 చ.మీ.ల [illegible] హద్దులు : దక్షిణం : [illegible] రోడ్డు, తూర్పు : [illegible] రోడ్డు, పడమర : ప్లాట్ నెం.59 యొక్క స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.63 యొక్క స్థలం.

2) చాంద్రపేట బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ లింగా రావు — అధీకృత అధికారి పేరు : శ్రీ వి. శివ రామన్ — ఫోన్ నెం.95500 40563

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ [illegible] వెంకటేశ్వర్లు (ఋణగ్రహీత), [illegible] 15-116, హస్తినాపురం, [illegible] బాపట్ల జిల్లా-523165. 2) శ్రీమతి [illegible] వీరరాఘవమ్మ (సహ-ఋణగ్రహీత) [illegible] శ్రీమతి [illegible] పెరాల మండలం, బాపట్ల జిల్లా-523166. [illegible]
డిమాండ్ నోటీసు తేది : 24.04.2024 — స్వాధీనత తేది : 29.08.2024
బకాయి మొత్తం : రూ.9,66,730/- [illegible] నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : బాపట్ల జిల్లా, చీరాల మండలం, [illegible] అసెస్‌మెంట్ నెం.2189, [illegible] సర్వే నెం.[illegible] 194.00 చ.గజాలు [illegible]
(రిజిస్టర్డ్ [illegible] దస్తావేజు నెం.3682, తేది.16.08.1984 & రిజిస్టర్డ్ [illegible] నెం.104/III/2010, తేది.27.08.2010)

3) వేటపాలెం బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ శ్రీనివాస్ — అధీకృత అధికారి పేరు : శ్రీ వి. శివ రామన్ — ఫోన్ నెం.98483 23340

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ [illegible] రావు పాలపర్తి (ఋణగ్రహీత), [illegible] 2) శ్రీ పాలపర్తి సూర్య ప్రకాష్ (సహ-ఋణగ్రహీత), [illegible] 3) శ్రీమతి పాలపర్తి [illegible] (సహ-హామీదారు), [illegible] చీరాల పోస్ట్, ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది : 17.05.2024 — స్వాధీనత తేది : 29.08.2024
బకాయి మొత్తం : రూ.21,88,461/- [illegible] నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర. ప్రకాశం జిల్లా, వేటపాలెం [illegible] డోర్ నెం.12-138, బ్లాక్ నెం.12, సర్వే నెం.109/3, వేటపాలెం గ్రామం వద్ద గల విస్తీర్ణం 186.00 చ.గజాలలోని భూమి & [illegible] శ్రీ పాలపర్తి సూర్య ప్రకాష్ [illegible]
(రిజిస్టర్డ్ దస్తావేజు నెం.1928/2014)

తేది : 31.08.2024
ప్రదేశం : ఒంగోలు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

తిరుమలనాథస్వామికి విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో తిరుమలనాథస్వామి

పెద్దారవీడు: మండల పరిధిలోని రాజంపల్లి సమీపంలో వెలసిన కలియుగ దైవం శ్రీ రాజ్యలక్ష్మి సమేత గొట్రాలికొండ తిరుమలనాథస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భవానీప్రసాద్ స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకం అనంతరం నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరించి పూలమాలతో అలంకరించిన తర్వాత భక్తులు విశేష పూజలు చేశారు. శ్రావణ మాసంలో చివరి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీచక్ర కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.


అలంకరణలో రాజ్యలక్ష్మి అమ్మవారు

భూముల ఆక్రమణదారులపై చర్యలు

పామూరు: దేవస్థాన భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ బొంతు మహేశ్వర రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ కె.జనార్దన్‌రెడ్డి అన్నారు. పామూరులో ఆక్రమణలకు గురైన మదనవేణుగోపాలస్వామి, వల్లీ భుజంగేశ్వర స్వామి ఆలయాలకు చెందిన స్థలాలు, వాటిలో నిర్మించిన దుకాణాలు, కందుకూరురోడ్డు, నెల్లూరురోడ్డు, విరువూరురోడ్డు, నెల్లూరుజిల్లా వేంపాడు సమీపంలోని ఆలయ భూములను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆక్రమణలకు గురైన ఆలయ భూములు, దుకాణాలు నిర్మించిన స్థలాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని షాపుల అద్దెకు బహిరంగ వేలం నిర్వహించాలని ఈఓ నరసింహబాబును ఆదేశించారు. జాతీయ రహదారి, రైల్వేలైన్ నిర్మాణం ద్వారా భూమి కోల్పోయిన ఆలయాలకు వచ్చే నష్టపరిహారం రూ.2 కోట్లు దేవాలయ ఖాతాలో జమయ్యే విధంగా, దేవాలయాల భూములన్నీ కూడా ఆన్‌లైన్‌లో దేవునిపేరుపై ఆన్‌లైన్ చేయాలని తహసీల్దార్ రమణారావును కోరారు. దేవాలయ భూములు అమ్మినా, కొనుగోలు చేసినా చెల్లవని ప్రజలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. ఆయన వెంట దేవదాయశాఖ సూపరింటెండెంట్ శ్రీధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పసుపులేటి రఘురాం, పలువురు పాల్గొన్నారు.


ఆలయ భూములను పరిశీలిస్తున్న దేవదాయశాఖ అధికారులు